

సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే సత్యనారాయణరావు

గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం..

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు
- రూ.2.05 కోట్ల సీసీ రోడ్లు, జీపీ భవనానికి శంకుస్థాపన

చిట్యాల, ఫిబ్రవరి 6 : కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కట్టుబడి ఉందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. మంగళవారం మండలంలోని జడల్‌పేటలో రూ.10లక్షల సీసీ, చిట్యాలలో రూ.30లక్షలు, కొత్తపేటలో రూ.60లక్షలు, చల్లగరిగెలో రూ.20లక్షలు, చింతకుంటరామయ్యపల్లి రూ.20లక్షలు, దూత్‌పల్లిలో రూ.5లక్షలు, వరికోల్‌పల్లి రూ.10లక్షలు, ఒడితల రూ.5లక్షలు, భావుసింగ్‌పల్లిలో రూ.5లక్షలు, ముచినిపర్తిలో రూ.5 లక్షల సీసీ రోడ్డు పనులు, గోపాలపూర్‌లో రూ.25 లక్షల జీపీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అలాగే భీష్మనగర్‌లో ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. భీష్మనగర్, గాంధీనగర్, జలపేటలో అంగన్‌వాడీ కేంద్ర భవనాలను నిర్మిస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..రాజకీయ పార్టీలకతీతంగా గ్రామాలను అభివృద్ధి పరచనున్నట్లు తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారుల సమన్వయం, ప్రజల భాగస్వామ్యంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో తాగు, సాగునీరు ఇబ్బందులు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం చేయనున్నట్లు పేర్కొన్నారు. హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ఆరు గ్యారంటీ పథకాలు అమలు చేస్తామన్నారు. మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఎస్ఈ రషీద్ షేక్, ఈఈ దిలీప్ కుమార్, డీఈ వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మధు వంశీకృష్ణ, జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఓరం సమ్మయ్య, మాజీ సర్పంచులు కామెడీ రత్నాకర్‌రెడ్డి, రవి పాల్గొన్నారు.

జీపీ విధులు పకడ్బందీగా నిర్వర్తించాలి

జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6: ప్రత్యేక అధికారులు గ్రామ పంచాయతీ విధులు పకడ్బందీగా నిర్వర్తించాలని జిల్లా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలో జీపీలకు నియమించిన ప్రత్యేక అధికారులకు విధులు, నూతన పంచాయతీరాజ్ చట్టం, ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ నిర్వహణ తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు నిర్వహించే వరకు మంచి పరిపాలన అందించాలన్నారు. నూతన పంచాయతీరాజ్ చట్టంపై అవగాహన పెంచుకోవాలన్నారు. గ్రామాల్లో ఫిబ్రవరి 7 నుంచి 15 వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ డ్రైవ్‌లో ప్రతిభ కనబరిచిన జీపీ సిబ్బందిని సన్మానిస్తామన్నారు.అసిస్టెంట్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, డీపీవో ఆశాలత, జడ్పీసీఈవో విజయలక్ష్మి, డీఆర్డీవో పురుషోత్తం, మిషన్ భగీరథ అధికారులు, జీపీల ప్రత్యేక అధికారులు పాల్గొన్నారు.

క్రీడలతో గొప్ప భవిష్యత్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 6 : క్రీడలతో భవిష్యత్‌లో గొప్ప స్థాయికి వెళ్లచ్చని ద్రోణాచార్య అవార్డు గ్రహీత, ఇండియా అథ్లెటిక్ కోచ్ నాగపురి రమేశ్ అన్నారు. మండలకేంద్రంలోని పాఠశాలలో స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో శిక్షణ పొందుతున్న క్రీడాకారులను ఆయన మంగళవారం పరిచయం చేసుకొని మాట్లాడారు. ప్రతిభ గల క్రీడాకారులు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నారని వారిని వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత స్థానికంగా ఉండే కోచ్‌లపై ఉందన్నారు. జాతీయ స్థాయి క్రీడల్లో వారు ఇండియా తరపున పాల్గొనే అవకాశం ఉంటుందని చెప్పారు. పట్టుదలతో రాణిస్తే ఉన్నత స్థాయికి ఎదుగుతారని సూచించారు. ఇక్కడ చాలా మంది క్రీడాకారులు ప్రాక్టీస్ చేయడాన్ని గుర్తించిన రమేశ్ కోచ్ పర్వతాల కుమారస్వామిని అభినందించారు. రమేశ్‌ను క్రీడాకారులు, కోచ్ సన్మానించారు.

న్యాయ సేవలు వినియోగించుకోవాలి

గణపురం, ఫిబ్రవరి 6 : ప్రజలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సేవలను వినియోగించుకోవాలని డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిలర్లు కంప అక్షయ, ప్రియాంక అన్నారు. మంగళవారం మండలంలోని చెల్పూర్ గ్రామంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అందించే సేవలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అక్షయ, ప్రియాంక మాట్లాడుతూ ప్రజలకు ఉచిత, సత్వర సమాన న్యాయం అందించడమే జిల్లా న్యాయ సేవాధికార సంస్థ లక్ష్యమన్నారు. సలహాలు, సూచనల కోసం జిల్లా కోర్టు ప్రాంగణంలోని జిల్లా న్యాయసేవాధికార సంస్థలో నేరుగా సంప్రదించాలని కోరారు.

లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పునరుద్ధరిస్తాం..

- పనులకు ప్రతిపాదనలు రూపొందించాలి
- మంత్రి శ్రీధర్‌బాబు
- పలిమెలలో రూ. 3.5కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- కాటారంలో కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం ఆవిష్కరణ

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, అధికారులు

పలిమెల/ కాటారం, ఫిబ్రవరి 6 : పలిమెల ఎత్తిపోతల పథకాన్ని పునరుద్ధరించి ఆయకట్టు రైతులకు సాగునీరు అందించేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఇంజినీర్లను ఆదేశించారు. సోమవారం రాత్రి మండల కేంద్రంలో ఎంపీటీసీ దండెర కల్యాణి రాజేందర్ నివాసంలో మంత్రి పల్లె నిద్ర చేశారు. మంగళవారం ఉదయం వివిధ గ్రామాల ప్రజల నుంచి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించారు. మండల కేంద్రంలో రూ.65 లక్షలతో మండల సమీకృత భవనం, రూ.1.43 కోట్లతో పీహెచ్‌సీ, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటు, ఇదివరకు ఉన్న వాటి మరమ్మతులకు రూ.90 లక్షలు ప్రభుత్వం కేటాయించింది. రూ.32లక్షలతో రెండు అంగన్‌వాడీ భవనాల పనులకు కలెక్టర్ భవేశ్‌మిశ్రాతో కలిసి మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం పలిమెల నుంచి హనుమకొండ వరకు ఆర్టీసీ నూతన బస్సు సర్వీస్‌ను అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. కలెక్టర్, మహిళా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి పంకెన గ్రామం వరకు మంత్రి బస్సులో ప్రయాణించారు. పంకెన కేజీబీవీని సందర్శించి విద్యాబోధన పద్ధతులు, డిజిటల్ క్లాస్‌ల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు అవసరమైన మరమ్మతులు చేసి ప్రిన్సిపాల్ గది, స్టాఫ్‌రూమ్, గ్రంథాలయం ఏర్పాటు చేస్తామన్నారు. కాటారం మండల కేంద్రంలో పద్మశాలీ సేవా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహాన్ని మంత్రి ఆవిష్కరించారు. అనంతరం తిమ్మన్నకుంటలో రూ.3లక్షల సీడీఎఫ్ నిధులతో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ప్రారంభించారు. వేర్వేరుగా జరిగిన ఈ కార్యక్రమాల్లో మంత్రి మాట్లాడుతూ కాంగ్రెస్ హయాంలో రూ.6 కోట్లు ఖర్చు చేసి 900 ఎకరాలకు పైగా ఆయకట్టుకు సాగునీరు అందించే దిశగా ఐడీసీ ద్వారా పలిమెల ఎత్తిపోతల పథకాన్ని నిర్మించి ట్రయల్ రన్ పూర్తి చేశామన్నారు. మళ్లీ దాని పునరుద్ధరణకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని మంత్రి చెప్పారు. కాటారంలో కొండా లక్ష్మణ్ బాపూజీ పేరిట పద్మశాలీ భవనానికి నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు.

గృహజ్యోతి సర్వే పకడ్బందీగా చేయాలి...

అర్హులైన వారికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించడానికి ఉద్దేశించిన గృహజ్యోతి పథకం సర్వేను పకడ్బందీగా చేపట్టాలని మంత్రి విద్యుత్ అధికారులను ఆదేశించారు. కాటారం జీపీ పరిధిలోని ఒకటో వార్డులో ట్రాన్స్‌కో ఎస్ఈ మల్సూరు నాయక్ నేతృత్వంలో డీఈ నాగరాజు ఏడీఈ నాగరాజు, ఏఈ మేఘనాథ్, ఏవో లక్ష్మీనారాయణ, విద్యుత్ సిబ్బంది చేపట్టిన గృహజ్యోతి సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మంత్రి మాట్లాడారు. దరఖాస్తుల సందర్భంగా కొందరు మీటర్, ఆధార్ నంబర్లు తప్పుగా ఇచ్చారని తెలిసిందని, క్షేత్రస్థాయి సర్వేలో అర్హులైన వారందరికీ ఉచిత విద్యుత్ అందేలా చూడాలన్నారు. కిరాయికి ఉన్న వారికి సైతం ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. ఆర్‌అండ్‌బీ అతిథి గృహానికి మరమత్తులు చేసి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఆర్డీవో కార్యాలయానికి తాత్కాలికంగా వేరే భవనాన్ని పరిశీలించడానికి నిర్ణయించారు. కార్యక్రమాల్లో ఆర్డీవో నారాయణ, ఎంపీపీలు పంతకాని సమ్మయ్య, కుర్సం బుచ్చక్క, ఎంపీటీసీలు జాడి మహేశ్వరి, మహేశ్, రవీందర్‌రావు, దండెర కల్యాణి, ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, తహసీల్దార్ నాగరాజు, కాటారం మండల ప్రత్యేకాధికారి సంజీవరావు, ఎంపీడీవో శంకర్ నాయక్, నీటి పారుదల శాఖ ఈఈ తిరుపతిరావు, పీఆర్ డీఈ సాయిలు, పలిమెల తహసీల్దార్ హేమ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో ప్రకాశ్‌రెడ్డి, పద్మశాలీ సంఘం నేతలు సమ్మయ్య, బలరాం, రమేశ్, రాజేందర్, సత్యనారాయణ, గట్టయ్య, కాంగ్రెస్ నాయకులు ప్రభాకర్‌రెడ్డి, సందీప్, ప్రభాకర్, రమేశ్‌రెడ్డి, సమ్మిరెడ్డి, శ్రీహరి, నవీన్‌రావు, లచ్చిరెడ్డి, రాజు, విక్రమ్, స్వప్న, సుజాత, సుగుణ పాల్గొన్నారు.

'పది'లో ఉత్తమ ఫలితాలు సాధించాలి



ఉపాధ్యాయులతో సమీక్షిస్తున్న సత్యనారాయణ

మహదేవపూర్(కాళేశ్వరం) ఫిబ్రవరి 6 : పదో తరగతి వార్షిక పరీక్షలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేలా చూడాలని వరంగల్ ఆర్జేడీ సత్యనారాయణ హెచ్ఎం, ఉపాధ్యాయులను ఆదేశించారు. మంగళవారం ఆయన కాళేశ్వరం, మండల కేంద్రంలోని పాఠశాలలను తనిఖీ చేశారు. రికార్డులు, విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరును పరిశీలించారు. ఉపాధ్యాయుల ఖాళీల వివరాలు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, విద్యాబోధనపై ఆరా తీశారు. అనంతరం హెచ్ఎంలు, ఉపాధ్యాయులతో సమీక్షించారు. విద్యార్థులపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ కనబర్చి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈవో దేవానాయక్, హెచ్ఎంలు బుచ్చిరెడ్డి, డీ శంకరయ్య, సత్యం, ప్రకాశ్‌బాబు, ఉపాధ్యాయులు ఆకుల అశోక్, మడ్క మధు, ప్రభాకర్ రెడ్డి, రాజిరెడ్డి పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టంగా చదవాలి

గణపురం : విద్యార్థులు ఇష్టంగా చదివి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆర్జేడీ సత్యనారాయణారెడ్డి అన్నారు. మంగళవారం ఆర్జేడీ మండలంలోని చెల్పూర్ జడ్పీ పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చక్కగా చదివి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో డీఈఓ రాంకుమార్, ఏసీజీఈ రవీందర్‌రెడ్డి, డీసీఈబీ చంద్రశేఖర్, ఏడీ రాజేందర్, భద్రయ్య, హెచ్ఎం అశోక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి జావెలిన్ త్రో పోటీలకు జంగేడు విద్యార్థి

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6: జంగేడు ప్రభుత్వ ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థి పోడియం లస్మయ్య ఇటీవల భూపాలపల్లిలో నిర్వహించిన అంతర్ జిల్లా జావెలిన్ త్రో పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హెచ్ఎం చిలువేరు అశోక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 16న గుజరాత్‌లో జరగబోయే పోటీల్లో లస్మయ్య పాల్గొంటాడని పేర్కొన్నారు. విద్యార్థిని ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సృజన, హనీఫ్, ముస్తాఫ్, ముస్తాక్, బీఎస్ రెడ్డి, రవీందర్, సుభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

12న జాబ్‌మేళా

కృష్ణకాలనీ, ఫిబ్రవరి 6 : భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఈనెల 12న జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహించనున్నట్లు ఉపాధి, కల్పనా శాఖ జిల్లా అధికారి అరూరి శ్యామల మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణలోని నాలుగు ప్రైవేట్ కంపెనీలు వెల్డర్లు, ఫిట్టర్లు, రేడియంట్ ఎలక్ట్రానిక్స్, పెట్రన్ ఎలక్ట్రానిక్స్, ఐటీ సొల్యూషన్స్‌లో అసెంబుల్ ఆపరేటర్లు మొత్తం 300 ఉద్యోగాలు కల్పించనున్నట్లు పేర్కొన్నారు. 18 సంవత్సరాలు నిండిన ఆసక్తి, అర్హత కలిగిన యువతీ, యువకులు 12న ఉదయం 10.30 గంటలకు విద్యార్హత సర్టిఫికెట్లు, బ్యాంక్ పాస్‌బుక్, ఆధార్, పాన్ కార్డు, నాలుగు పాస్ ఫొటోలతో హాజరు కావాలన్నారు. వివరాల కోసం 77024 57968లో సంప్రదించాలని శ్యామల తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

వెంకటాపురం(నూగూరు), ఫిబ్రవరి 6 : మండలంలోని పాతమురికాల గ్రామ సమీపంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. గ్రామస్తుల కథనం ప్రకారం.. మిర్చి తోటలో కూలీలతో పని చేయించేందుకు బెస్తగూడెం గ్రామానికి చెందిన నారాయణ బైక్‌పై వెళ్తున్నాడు. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం మత్తేడు గ్రామానికి చెందిన గొర్ల సంజయ్ బైక్‌పై వస్తూ అదుపుతప్పి నారాయణ వాహనాన్ని ఢీకొట్టాడు. నారాయణకు తీవ్ర గాయాలు కాగా, సంజయ్ కాలికి గాయమైంది. బాధితులను వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించినట్లు గ్రామస్తులు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **G.VENKATA RAJI REDDY** (Old Name), **S/o. GANTA MOHAN REDDY,** R/o. H.No. 1-1-956, Siddartha Nagar, Kazipet, Hanamkonda Dist., T.S., Here by declare that I have Changed My Name to **GANTA VENKAT RAJI REDDY** (New Name)
NTW-0346

CHANGE OF NAME

★I, **MAMIDALA ANNAPURNA** (New Name), previously called **MAMIDALA ANNAPOOORNA** (Old Name), **W/o. MAMIDALA PRAKASH,** R/o. H.No. 1-9-965, Postal Colony, Near: Adalath, Hanamkonda Dist.- 506002, T.S., solemnly declare.
NTW-16901

WANTED

★ త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మేడారం జాతర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా లచ్చుపటేల్?

లచ్చుపటేల్

తాడ్వాయి, ఫిబ్రవరి 6 : మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర ఉత్సవ కమిటీ చైర్మన్‌గా మండలంలోని కొండపర్తికి చెందిన అర్రెం లచ్చుపటేల్‌ను మంత్రి సీతక్క ఖరారు చేసినట్లు సమాచారం. చైర్మన్‌తో పాటు 12 మంది డైరెక్టర్లు కమిటీలో ఉండనున్నారు. ఈనెల 11న కమిటీని అధికారికంగా ప్రకటించే అవకాశం ఉంది. శాశ్వత ట్రస్ట్‌బోర్డు ఏర్పాటు చేసేందుకు సమయం లేకపోవడంతో మహాజాతర సమీపించడంతో తాత్కాలికంగా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేయనున్నారు.

వైద్య శిబిరంలో మందులను పరిశీలిస్తున్న డీఎంహెచ్ఓ అప్పయ్య

వైద్య శిబిరాలను పరిశీలించిన డీఎంహెచ్‌వో

తాడ్వాయి, ఫిబ్రవరి 6 : మేడారం పరిసరాల్లో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాలను మంగళవారం డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య ఆకస్మికంగా సందర్శించారు. ఆయా శిబిరాల్లో భక్తులకు అందిస్తున్న సేవలు, ఇప్పటి వరకు వైద్యం పొందిన వారి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం టీటీడీ కల్యాణ మండపంలోని వైద్య శిబిరాన్ని సందర్శించి విధుల్లో ఉన్న వైద్యుల వివరాలు, భక్తులకు అందించిన సేవలను అడిగితెలుసుకున్నారు. ఇప్పటి వరకు 3,250 మంది భక్తులు దగ్గు, జలుబు, జ్వరం తదితర సమస్యలతో వైద్య సేవలు పొందినట్లు డీఎంహెచ్‌వో చెప్పారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

మొండయ్య (ఫైల్)

మహదేవపూర్(కాళేశ్వరం), ఫిబ్రవరి 6 : అప్పుల బాధతో రైతు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో జరిగింది. ఏఎస్సై రాజేశం తెలిపిన వివరాల ప్రకారం.. పల్గుల గ్రామానికి చెందిన పాలిశెట్టి మొండయ్య (46) తన ఐదెకరాల వ్యవసాయ భూమిలో 3 ఎకరాలు పత్తి, 2 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నాడు. సాగు కోసం రూ.5లక్షల అప్పు చేశాడు. చేసిన అప్పులు తీర్చలేక మనస్తాపంతో తన పొలం వద్ద చెట్టుకు సోమవారం ఉరేసుకున్నాడు. మృతుడి భార్య లావణ్య ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్సై వెల్లడించారు. మొండయ్యకు కుమారుడు, కుమార్తె ఉన్నారు.

మందుల పంపిణీలో నిబంధనలు పాటించాలి

మందులను పరిశీలిస్తున్న ఏడీ రాజ్యలక్ష్మి

తాడ్వాయి, ఫిబ్రవరి 6 : జాతర సమయంలో అనారోగ్య కారణాలతో వచ్చే భక్తులకు మందులు పంపిణీ చేసే సమయంలో తగిన నిబంధనలు పాటించాలని ఔషధ నియంత్రణ శాఖ వరంగల్ అసిస్టెంట్ డైరెక్టర్ రాజ్యలక్ష్మి అన్నారు. మంగళవారం ఆమె మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి రోగులకు అందిస్తున్న మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రోగులకు డాక్టర్లు సూచించిన మందులను ఒకటికి రెండు సార్లు సరి చూసుకొని ఇవ్వాలన్నారు. జాతర సమయాల్లో ప్రైవేట్ వ్యక్తులు, ఆర్ఎంపీ డాక్టర్లు లైసెన్స్‌లు లేకుండా మందులు నిల్వచేస్తే ఔషధ నియంత్రణ అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వైద్య శిబిరాల్లోనే చికిత్స పొందాలని భక్తులకు సూచించారు. అనంతరం వనదేవతలను ఏడీ దర్శించుకొని మొక్కులు చెల్లించారు.

మిగులు భూములు పేదలకు పంచాలి

మాట్లాడుతున్న సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య

వాజేడు, ఫిబ్రవరి 6 : రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను పేదలకు పంచాలని, గుడిసెవాసులకు పట్టాలివ్వాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు నాగయ్య అన్నారు. మండలకేంద్రంలోని ఐటీఐ సమీపంలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న వారికి మంగళవారం నుంచి రెండురోజులపాటు శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కదారిపట్టిస్తూ బడా వ్యాపారవేత్తలకు దేశ సంపదను ధారాదత్తం చేస్తున్నదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బీరెడ్డి సాంబశివ, జిల్లా కమిటీ సభ్యులు గ్యానం వాసు, చిట్టిబాబు, మండల కార్యదర్శి కొప్పుల రఘుపతి, దామోదర్, దేవయ్య, కృష్ణబాబు, చంటి, సంతోష్, సౌమ్య, ముత్తయ్య పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి రూ.5లక్షలు అందజేత

చెక్కు అందిస్తున్న తహసీల్దార్

ఏటూరునాగారం, ఫిబ్రవరి 6 : మండలంలోని కొండాయిలో గత ఏడాది వచ్చిన వరదల్లో కొట్టుకుపోయిన ఎండీ రషీద్ కుటుంబానికి ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 5లక్షల చెక్కును మంగళవారం తహసీల్దార్ ఖాజామొయినుద్దీన్ అందజేశారు. వరద మృతులకు కేసీఆర్ ప్రభుత్వం రూ. 5 లక్షల చొప్పున ప్రకటించిన విషయం తెలిసిందే. కొంత మంది మృతులకు గతంలోనే రూ.5 లక్షలు చొప్పున పరిహారం అందజేయగా తాజాగా రషీద్ కుటుంబానికి ఇచ్చారు. కార్యక్రమంలో ఎంఆర్ఐ శ్రీనివాస్, కాంగ్రెస్ మైనార్టీ నాయకులు అయూబ్, ఖలీల్ పాల్గొన్నారు.

భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ శబరీష్

భరోసా కేంద్రం ప్రారంభం

ములుగురూరల్, ఫిబ్రవరి 6 : పోక్సో చట్టం కేసుల బాధితుల కోసం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన భరోసా సెంటర్‌ను ఎస్పీ డాక్టర్ శబరీష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోక్సో కేసుల్లో పురోగతి సాధించేందుకు భరోసా సెంటర్లు ఎంతో ఉపయోగపడుతాయన్నారు. బాధితులకు మద్దతు కల్పించడంతో పాటు కౌన్సెలింగ్, న్యాయ సేవలను భరోసా సెంటర్ ద్వారా అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో భరోసా సెంటర్ నోడల్ ఆఫీసర్, డీఎస్పీ సుభాష్‌బాబు, ములుగు సీఐ రంజిత్‌కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్, మధులిక, కమలాకర్, సీడబ్ల్యూసీ చైర్మన్ ససుద, డీడబ్ల్యూవో ప్రేమలత, డీసీపీవో ఓంకార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ములుగు జిల్లాకు వనదేవతల పేరు పెట్టాలి

తాడ్వాయి, ఫిబ్రవరి 6 : ములుగు జిల్లాకు వనదేవతలు సమ్మక్క-సారలమ్మ పేరు నామకరణం చేయాలని కోరుతూ పూజారుల సంఘం అధ్యక్షుడు సిద్దబోయిన జగ్గారావు, తుడుందెబ్బ ఆదివాసీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు వట్టం ఉపేందర్ కరపత్రం ఆవిష్కరించారు. ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు ముంజాల భిక్షపతి గౌడ్ అధ్యక్షతన కరపత్రం ఆవిష్కరణలో వారు మాట్లాడారు. ములుగు జిల్లాకు అమ్మవార్ల పేరు నామకరణం చేయడం న్యాయమైన డిమాండ్ అన్నారు. ఉద్యమ పోరాట ఫలితమే ములుగు జిల్లా అని గతంలో మేడారం వచ్చిన రేవంత్‌రెడ్డి తాము అధికారంలోకి వస్తే సమ్మక్క, సారలమ్మ ములుగు జిల్లా అని ప్రకటిస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. అధికారంలో వచ్చినందున జిల్లా పేరు మార్చాలని డిమాండ్ చేశారు

లక్ష్యం చేరుకునే వరకు శ్రమించాలి

ములుగురూరల్, ఫిబ్రవరి 6 : విద్యార్థులు తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను చేరుకునే వరకు నిరంతరం శ్రమించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ అన్నారు. సౌత్ ఇండియా సైన్స్‌ఫెయిర్‌కు ఎంపికైన రామన్నగూడెం పాఠశాల విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ శ్యామ్ సుందర్‌రెడ్డి, హెచ్ఎం కొయ్యల మల్లయ్యను అదనపు కలెక్టర్ సోమవారం ఆమె కార్యాలయంలో సన్మానించారు. విద్యార్థులను ప్రోత్సహించిన జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్‌ను అభినందించారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు లక్ష్యాలను నిర్దేశించి నూతన ఆవిష్కరణల కోసం కృషి చేయాలని సూచించారు. డీసీఈబీ కార్యదర్శి విజయమ్మ, విద్యార్థులు మైథిలి, రక్షిత, మనీశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పెగడపల్లి గురుకులంలో రేపు మెడికల్ క్యాంపు

భూపాలపల్లి రూరల్, ఫిబ్రవరి 6: మహాముత్తారం మండలం పెగడపల్లి గిరిజన గురుకులంలో ఫిబ్రవరి 8న మెగా మెడికల్ క్యాంపు నిర్వహించనున్నట్లు ఎస్పీ కిరణ్ ఖరే మంగళవారం ఒక ప్రకటనలో తె